
సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్


జై బీఆర్ఎస్ అని నినదిస్తున్న మహిళలు

# రాష్ట్రం కోసం ఆలోచించే నాయకుడు కేసీఆర్


28వ డివిజన్‌లో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ పులేందర్, నాయకులు

- మరోసారి ఆదరించండి... కారు గుర్తుకు ఓటేయండి
- రామగుండం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్

కోల్‌సిటీ, నవంబర్ 3:రాష్ట్రం కోసం ఆలోచించే నాయకుడు సీం కేసీఆర్ అని రామగుండం అసెంబ్లీ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్ అన్నారు. గోదావరిఖని మార్కండేయ కాలనీలోని ఫంక్షన్ హాల్‌లో కార్పొరేషన్ మహిళా కార్మికులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చందర్ మాట్లాడారు. కన్నవాళ్లకు దూరంగా వెళ్లి ఎక్కడో వైద్య విద్య చదవడం కంటే మన కళ్లెదుటే మన పిల్లలు డాక్టర్ చదువుకోవాలనే సంకల్పంతో సీఎం కేసీఆర్‌ను ఒప్పించి పట్టుబట్టి రామగుండంకు మెడికల్ కళాశాల తీసుకవచ్చానని తెలిపారు. రామగుండం మున్సిపల్ మహిళా కార్మికుల త్యాగాలను వెలకట్టలేమని, వారంతా ఆరోగ్యంగా ఉంటేనే ఈ ప్రాంతం ఆరోగ్యంగా ఉంటుందన్నారు. తెలంగాణ భవితకు భరోసాగా సబ్బండ వర్గాలు లబ్ధి చేకూరేలా బీఆర్ఎస్ మేనిఫెస్టో ను సీఎం కేసీఆర్ అమలు చేయబోతున్నారన్నారు. రామగుండం అభివృద్ధి కోసం తపిస్తున్న తనను ఈసారి ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. అనంతరం 5వ డివిజన్‌కు చెందిన కాంగ్రెస్ నాయకులు వేముల శంకరయ్య, అడిచెర్ల రాజేశం, బూట్ల శంకర్, మహిళలు కవిత, సావిత్రి, కమలతోపాటు 30 మంది బీఆర్ఎస్‌లో చేరగా, వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ రామగుండం ఎన్నికల ఇన్‌చార్జి నారదాసు లక్ష్మణ్ రావు, మేయర్ అనిల్ కుమార్, నాయకులు కౌశిక హరి, డిప్యూటీ మేయర్ అభిషేక్, కార్పొరేటర్ కృష్ణవేణి, నాయకులు పాల్గొన్నారు.

**నీటి గోస తీర్చిండు...ఓటేసి గెలిపించుకుందాం..**

30 ఏళ్లుగా డివిజన్‌లో ఎదు ర్కొంటున్న నీటి సమస్యను వెంటనే పరిష్కరించిన చిన బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కోరుకంటి చందర్‌కు ఓటేసి గెలిపించుకుందామని 28వ డివిజన్ కార్పొరేటర్ ఇంజపురి పులేందర్ కోరారు. డివిజన్ పరిధిలోని విద్యానగర్, వినోభానగర్‌లో గడప గడపకూ వెళ్లి బీఆర్ఎస్ మ్యాని ఫెస్టోపై అవగాహన కల్పించారు. తెలంగాణ ప్రభుత్వం వచ్చాక 9 ఏళ్లలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించారు. 28వ డివిజన్‌లో తాగునీటి ఎద్దడి తీవ్రంగా ఉండేదనీ, గతంలో ఈ డివిజన్ ప్రజలు అటు సింగరేణికి, ఇటు మున్సిపాలిటీకి ఎన్నిసార్లు విన్నవించుకున్నా ఎవరూ పట్టించుకోలేదన్నారు. ఎమ్మెల్యేగా చందర్ బాధ్యతలు తీసుకున్నాక డివిజన్‌లో 30 ఏళ్ల సమస్యను పరిష్కరిం చారని చెప్పారు. కార్పొరేషన్ ఇంజినీరింగ్ అధికారులతో మాట్లాడి మిషన్ భగీరథ పైపులైనును ఈ ప్రాంతానికి మళ్లించి వారంలోనే నీటి సమస్యను పరిష్కరించారని గుర్తు చేశారు. నిరంతరం ప్రజాక్షేత్రంలోనే ఉంటూ సమస్యలను పరిష్కరించే ఓపిక చందర్‌లోనే చూశామని చెప్పారు. రామగుండంలో గులాబీ జెండా ఎగరడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో నాయకులు రొంటాల రాధక్క, నల్లాల చంద్రకళ, బండారి విజయలయ్మా, కేపీ సుభద్ర, లక్ష్మీ, భాగ్యలక్ష్మీ, మమత, శ్రీలత, వరలక్ష్మీ, ప్రియదర్శిని, ఉప్పులేటి హన్మంతు, ఋషేంద్రం, మైస రమేశ్, రాంచందర్ పాల్గొన్నారు.

## ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం


ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం

కోల్‌సిటీ, నవంబర్ 3: రామగుండం ముదిరాజ్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా మాజీ కమిషనర్ పిల్లి శివయ్యను ఎన్నుకున్నారు. ఈ మేరకు స్థానిక మార్కండేయ కాలనీలో శుక్రవారం ముదిరాజ్ కులస్థుల సమావేశంలో నూతన కార్యవర్గంను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ప్రధాన కార్యదర్శిగా దబ్బెట శంకర్, కోశాధికారిగా రజనీకాంత్ ఉపాధ్యక్షులుగా తూడి రాజయ్య, రాజనర్సు, పిట్టల సురేశ్, ప్రచార కార్యదర్శిగా భిక్షపతి, కార్యవర్గ సభ్యులుగా గణవేణి సంపత్, పిట్టల బాబురావులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో పిల్లి శేఖర్, పిడుగు కృష్ణ, గూళ్ల మల్లికార్జున్, జంగపల్లి కృష్ణ, దండు రవీందర్, పిట్టల శంకర్, సత్యనారాయణ, బోయిని కుమార్, ఆకుల భూమయ్య, చెరుకు శంకర్, పిల్లి సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల తనిఖీలు

జూలపల్లి, నవంబర్ 3 : పెద్దాపూర్, తేలుకుంటలో శుక్రవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేశారు. అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో అక్రమంగా డబ్బు, మద్యం తరలించకుండా చర్యలు తీసుకుంటున్నారు. ఆధారాలు లేకుండా డబ్బు తరలిస్తే కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ వెంకటకృష్ణ తెలిపారు.

## ఫోన్ అప్పగింత

చీమలపేట గ్రామానికి చెందిన అముండ్ల అశోక్‌కు శుక్రవారం ఎస్ఐ వెంకటకృష్ణ మొబైల్ ఫోన్ అప్పగించారు. అశోక్ చీమలపేట-జూలపల్లి గ్రామాల మధ్య ఇటీవల తన ఫోన్ పోగొట్టుకున్నాడు. ఈ క్రమంలో పోలీసులకు ఫిర్యాదు చేయగా, సీఈఐఆర్ పోర్టల్ ద్వారా గుర్తించారు. ఈ సందర్భంగా అశోక్ పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామాల్లో ఓటరు అవగాహన సదస్సులు


పాలకుర్తి : మాట్లాడుతున్న ఎంపీడీవో లలిత

పాలకుర్తి, నవంబర్3: పాలకుర్తి మండలంలోని గుడిపల్లి, జయ్యారం, పుట్నూర్, గుడిపెల్లి రామారావుపల్లి గ్రామాల్లో శుక్రవారం ఓటరు అవగాహన సదస్సు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారధి కళాకారులు ఓటర్లకు ఓటుచైతన్యం గురించి వివరించారు. ఈనెల 30న జరుగనున్న ఎన్నికల్లో అధికసంఖ్యలో ఓటింగ్‌లో పాల్గొనాలని ఎంపీడీఓ లలతి కోరారు. కర్యాక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్లు విజయ, సువర్ణ, సాంస్కృతిక సారధి కళాకారులు కోంద్ర వెంకన్నగౌడ్, మల్లేశంగౌడ్, సరిత గౌడ్, శంకర్‌గౌడ్, సుధీర్, రాజన్న, శ్రవణ్ తదితరులు పాల్గొన్నారు.

**ఓటు ప్రాధాన్యతపై ముగ్గుల పోటీలు**

కోల్‌సిటీ, నవంబర్ 3: ఓటు ప్రాధాన్యత, వినియోగంపై స్వీప్ కార్యక్రమంలో భాగంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రామగుండం రిటర్నింగ్ అధికారి జే అరుణ శ్రీ ఆదేశాల మేరకు శుక్రవారం రామగుండం నగర పాలక సంస్థ కార్యాలయంలో ముగ్గుల పోటీలు నిర్వహించారు. నగర పాలక కమిషనర్ నాగేశ్వర్, స్వీప్ జిల్లా నోడల్ అధికారి రవూఫ్ ఖాన్, స్వరూపరాణి, మెప్మా డీఎంసీ, మీడియా కమ్యూనికేషన్ నోడల్ అధికారి రజనీలు హాజరై పర్యవేక్షించారు. పటిష్టమైన ప్రజాస్వామ్య నిర్మాణంలో ఓటు వజ్రాయుధమనీ, ఓటును సక్రమంగా వినియోగించుకోవాలని మహిళలకు అవగాహన కల్పించారు. ముగ్గులు వేయడంలో ప్రతిభ కనబర్చిన మహిళలను ఎంపిక చేశారు. అనంతరం చైతన్యరథంతో పారిశ్రామిక ప్రాంతంలో ఓటరు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు

## నిషేధాజ్ఞల పొడిగింపు

ఫర్టిలైజర్‌సిటీ, నవంబర్ 3: బహిరంగ ప్రదేశాల్లో మద్యపానం, డీజే డ్రోన్‌లపై ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నట్లు రామగుండం పోలీస్ కమిషనర్ రెమో రాజేశ్వరి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణ ప్రజలు ఎదర్కొంటున్న ఇబ్బందుల దృష్ట్యా కమిషనరేట్ పరిధి మంచిర్యాల, పెద్దపల్లి జోన్‌లలో ఉన్న బహిరంగ ప్రదేశాల్లో మద్యంపానంపై అమల్లో ఉన్న నిషేధాజ్ఞలను పొడిగిస్తున్నట్లు తెలిపారు. చిన్నారులు, వృద్ధులు, విద్యార్థుల చదువులకు భంగం కలుగకుండా శబ్ద కాలుష్య నుంచి కాపాడేందుకు భారీ సౌండ్‌లతో కూడిన డీజే సౌండ్ వినియోగంపై నిషేధాజ్ఞలు విధించినట్లు తెలిపారు. ఈ నిషేధాజ్ఞలు డిసెంబర్1 వరకు అమలులో ఉంటాయన్నారు. నిషేధాజ్ఞలను ఉల్లంఘిస్తే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## రాష్ట్ర సెస్టోబాల్ జట్ల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో చైర్మన్

యైటింక్లయిన్ కాలనీ, నవంబర్ 3 : తెలంగాణ సెస్టోబాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర సెస్టోబాల్ బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. సెస్టోబాల్ సౌత్ జోన్ చైర్మన్ జక్కుల దామోదర్‌రావు ఆధ్వర్యంలో శుక్రవారం స్పందన పాఠశాలలో ఏర్పాటు చేసిన ఎంపిక పోటీల కార్యక్రమానికి ఓసీపీ-1 బేస్ వర్క్‌షాప్ హెచ్‌వోడీ ఎస్ నజీర్ అహ్మద్ హాజర్యారు. 5వ సీనియర్, రెండో సబ్ సబ్ జూనియర్ బాలబాలికల జట్లను ఎంపిక చేశారు. ఈ సందర్భంగా నజీర్ మాట్లాడుతూ జాతీయ స్థాయిలో రాణించి రాష్ట్రానికి గుర్తింపు తీసుకరావాలని సూచించారు. డిసెంబర్ 15 నుంచి 17 వరకు పంజాబ్‌లో జరుగనున్న జాతీయ పోటీల్లో పాల్గొని రాష్ట్ర కీర్తిని చాటాలన్నారు. కార్యక్రమంలో సెస్టోబాల్ జిల్లా బాధ్యులు ఓదెలు యాదవ్, సత్యనారాయణ, నవీన్, భీమేష్, అంజయ్య, యశ్వంత్, స్రవంతితోపాటు క్రీడాకారులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ నిర్మాణానికి సహకరించాలి

గోదావరిఖని, నవంబర్ 3: సంఘటిత, అసంఘటిత రంగ కార్మిక వర్గం కోసంరాజీలేని పోరాటాలు చేసిన ఐఎఫ్‌టీయూ రాష్ట్ర నాయకుడు యు.రాములు స్మారక గ్రంథాలయాన్ని గోదావరిఖని ప్రశాంత్ నగర్‌లో నిర్మించేందుకు అన్ని వర్గాలు సహకరించాలని నిర్మాణ కమిటీ గౌరవ అధ్యక్షురాలు యు.హేమలత కోరారు. గ్రంథాలయ స్థలాన్ని కొంతమంది సహకారంతో అక్రమంగా కబ్జా చేసేందుకు భూ మాఫియా ప్రయత్నించిందని ఆరోపించారు. దీనిని అడ్డుకునేందుకు ప్రశాంత్ నగర్ వాసులు, సీపీఐఎంఎల్ ప్రజా పంథా నాయకుల సహకారంతో అడ్డుకున్నట్లు తెలిపారు. రాములుపై అభిమానంతో గ్రంథాలయాన్ని నిర్మిస్తామని ప్రకటించడం స్వాగతించదగిన విషయమని చెప్పారు. రామగుండం పారిశ్రామిక ప్రాంతంలో రాములు పేరు చిరస్థాయిగా నిలిచిపోయేందుకు గ్రంథాలయం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. గ్రంథాలయ నిర్మాణానికి అన్ని రాజకీయ పార్టీలు సహకరించాలని కోరారు.

## ఉచితంగా డయాబెటిక్ నిర్ధారణ పరీక్షలు


పరీక్షలు చేస్తున్న సిబ్బంది

కోల్‌సిటీ, నవంబర్ 3: లయన్స్ క్లబ్ ఆఫ్ రామగుండం ఆధ్వ ర్యంలో ఉచితంగా డయాబెటిక్ నిర్ధారణ పరీక్షలు చేశారు. గోదావరిఖని జవహర్‌నగర్‌లో గల సింగరేణి స్టేడియంలో శుక్రవారం ఉదయం క్లబ్ అధ్యక్షురాలు లయన్ తానిపర్తి విజయలక్ష్మి హాజరై పరీక్షలను ప్రారంభించారు. వ్యాయామానికి వచ్చే వారికి దాదాపు వంద మందికి ఉచితంగా బీపీ, షుగర్ వ్యాధి పరీక్షలు చేశారు. వీరిలో దాదాపు 80 మంది డయాబెటిక్‌తో బాధపడుతున్నట్లు గుర్తించారు. ప్రతి రోజూ క్రమం తప్పకుండా అర్ధగంట వాకింగ్ చేస్తే ఏ వ్యాధులు కూడా దరి చేరవని సూచించారు. కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శి కళావతి, కోశాధికారి మనీషా అగర్వాల్, లయన్ గోపాల్ రావు, లయన్ రామస్వామితోపాటు సభ్యులు ఉన్నారు.